(తె) కృష్ణచైతన్య రత్నం.

శ్రీః

ప్రపన్నవైభవరక్ష.

ఇయ్యది
కొందరు భాగవతుల ప్రార్థనచే
శ్రీభూతపురీ వాస్తవ్యులగు
శ్రీమాన్,

పరవస్తు - రామానుజాచార్యులచే

రచియింపఁబడి

చెన్నపురి:
శ్రీనికేతనముద్రాక్షరశాలయందు
ముద్రించఁబడినది.

దీనివెల అణాలు 2.

1916.

బ్రహ్మవిదుత్క్రాన్తి గమన శ్రుతులు.

"శతంచైకాచ హృదయస్య నాడ్య స్తాసాం మూర్ధాన మభిని స్సృతైకా। తయోర్ధ్వ మాయ న్నమృతత్వమేతి విష్వఙ్జన్యా ఉత్క్రమణే భవన్తి" కఠోపనిషత్-౨-౬-౧౬.

తేన ప్రద్యోతేనైష ఆత్మా నిష్క్రామతి చక్షుషోవా మూర్ధ్నో వాఽన్యేభ్యోవా శరీర దేశేభ్యః" బృహ-౬-౪-౨.

"అథ యత్రైత దస్మాచ్ఛరీరాదుత్క్రామ త్యథైతై రేవ రశ్మిభి రూర్ధ్వమాక్రమతే...శతం చైకాచ హృదయస్య నాడ్యః ఛా-౮-౬-౫

స య ఏషో న్తర్హృదయ ఆకాశః తస్మిన్నయం పురుషో మనో మయః...వ్యపోహ్య శీర్ష కపాలే। భూరిత్యగ్నౌ ప్రతితిష్ఠతి। భువఇతివాయౌ। సువరిత్యాదిత్యే" తైత్తిరీయ-శీక్షా-౬-అను.

"సంవత్సరా దాదిత్య మాదిత్యా చ్చన్ద్రమసం చన్ద్రమసో విద్యుతం తత్పురుషోఽమానవః" ఛా-౪-౧౫-౫.

యేచేమేరణ్యే శ్రద్ధాగ్ం సత్య ముపాసతె తెఽర్చిషమభిసమ్భవన్తి అర్చిషోఽహ రహ్న ఆపూర్యమాణపక్ష మాపూర్యమాణపక్షాద్యాన్ షణ్మాసానుదఙ్ఙాదిత్య ఏతి మాసేభ్యో దేవలోకం దేవలోకా దాదిత్య మాదిత్యా ద్వైద్యుతం తాన్వైద్యుతా త్పురుషోఽమానవ ఏత్య బ్రహ్మలోకా న్గమయతి" బృహ-౮-౨-౧౫.

"ఏతం దేవయానం పన్థాన మాసాద్యాగ్ని లోక మాగచ్ఛతి స వాయులోకం స వరుణలోకం స ఆదిత్యలోకం స ఇన్ద్రలోకం స ప్రజాపతిలోకం స బ్రహ్మలోకమ్" కౌషీతకీ-బ్రా-౧-అ-3.

వైశ్వానరం యాతి విహాయసా గతస్సుషుమ్నయా బ్రహ్మపథేన శోచిషా। విధూతకల్కోఽథ హారే రుదస్తా త్ప్రియాతి చక్రం నృప శైంశుమారమ్॥ శ్రీభాగవతము ౨-సం-౨-అ-౨౪ శ్లో.

Printed at the Sreenikathanum Press, Madras.

ఈప్రమాణంబులను బాగుగజూడవలయును.

శ్రీ. ఉ. వే. తిరునీర్మలై గోమఠం-కృష్ణమాచార్యులనువారు "భగవ" ద్భాగవత నిర్యాణకాలంబున యమతద్భటాది దర్శనము లేక ప్రాణోత్క్రమణము గానేరదని సాధించుటకు ఉదహరించియుండు ప్రమాణములు:—

1. "ఉయిర్ కొణ్డుడలొఴియ ప్పోదుమ్బోదోడి, అయర్ వెన్ఱు తీర్ప్పాన్ పెయర్పాడి" నాన్ముకన్ తిరువన్దాది ౮౮ పా.

2. "తుయరమేతరు...అయరవాఙ్గు నమన్ఱమర్కళు నఞ్జినై యచ్చుతన్ త్తనై౨" తిరువాయ్మొఴి 3-ప. ౬-తి. ౮-పా.

3. "తిఱమ్బేల్ మిన్ కణ్డీర్ తిరువడితన్నామమ్, మఱన్దుమ్ పుఱన్దొఴామాన్దరై, ఇఱైఞ్జియమ్, శాదువరాయ్ ప్పోదుమిన్గళ్ ఎన్ఱాన్ నమనుమ్ తన్ తూతువరైక్కూవి చ్చెవిక్కు" నాన్ముకన్ తిరువన్దాది ౬౮-పా.

4. అరుంబదమునందు "స్వచరణసమాశ్రితానాం పూర్వవృత్తమవలోక్య తదనుగుణం జ్ఞానక్షోభో యథా భవతి తథా ప్రాణా నాద ధానానాం యమభటానామ్" "తన్ తిరువడికళై ఆశ్రయిత్తారై"

5. "ధర్మరాజ నమస్తేస్తు సాక్షా ద్ధర్మ స్వరూపిణే"

6. "కస్యచిత్త్వథ కాలస్య రామే ధర్మపథే స్థితే। కాలస్తాపసరూపేణ రాజద్వారం" ఉత్తరరామాయణమునందు ౧౦3-స. ౧-శ్లో.

7. "అథ తత్రాగమ బ్బ్రహ్మా భవాన్యాచ సమం భవః" భాగవతము ౧౧-స్కం. 3౧-అ. ౧ శ్లో.

8. "నఖలు భాగవతా యమవిషయం గచ్ఛన్తి"

9. "సర్వేఽస్మై దేవా బలి మావహన్తి" తై-ఉ-శీ-౧-అను.

10. "నమన్తి దైత్యాః" ఇత్యాది ప్రమాణంబులు వారి యభిప్రాయంబులకు బాధకంబులని నిరూపింపబడును.

శ్రీరస్తు.

శ్రీమతే రామానుజాయ నమః.



ప్రపన్న వైభవ రక్షయందు

పరపక్ష ప్రతిక్షేపమను పూర్వభాగము.

శ్రీమన్నారాయణం దేవం శ్రద్ధయా స్మరతాం సతామ్ ।
పాదామ్భోజయుగం సేవే యమదృష్టినివారకమ్ ॥

పరమ భాగవతోత్తములారా! శ్రీపెరుంబూదూరు వాస్తవ్యులగు తిరుణీర్మలై గోమఠం కృష్ణమాచార్యులనువారు ఆనన్దనామ సం॥ మాశి నెల 10 తేది ఆదివారమున "ప్రపన్న వైభవ" మను పత్రికను ముద్రింపించి వెల్లడిచేసిరి. ఎట్టిభాగవతోత్తములకైనను యమదర్శనము లేక ప్రాణోత్క్రమణమగుట లేదని పైఁజెప్పిన పత్రికయందు వారు సాధింపంబూనుకొనిరి. కొందఱు భాగవతులీ పత్రికనుంజదివి శాస్త్రసంప్రదాయవిరుద్ధంబైన ఈయమదర్శన నైయత్యమునకు ఖండనంబొసంగుట యత్యావశ్యకంబని కోరుటచే నేను గొంత వ్రాయుటకు యత్నించితిని.

పరపక్ష ప్రతిక్షేపమను పూర్వభాగమునందు, ప్రపన్నవైభవ పత్రికను ప్రచురించినవారు యమదర్శన నైయత్యమును నిరూపించుటకు ఏయే ప్రమాణములు సాధకములనితలంచి వ్రాసిరో ఆ యా ప్రమాణములు వారి యభిమతంబునకు ప్రతికూలములని నిరూపింపఁబడును.

(1) నాన్ముకన్ తిరువన్దాది 88-వ పాశురము-" ఉయిర్ కొణ్డుడ లొష్షియ ఓడుమ్బోతోడి అయర్వెన్ఱు తీర్ప్పార్" వ్యా-(ఉయిర్ కొణ్డ్రి త్యాది) ఆత్మా శరీరత్తై ప్పోకట్టు ప్రాణనైక్కొణ్డు యమభటరాలే ప్రేరితనాయ్ ప్పోమ్బోదు ఆశ్రితరానవర్కళై యాళిట్టన్నితొఴాదే తానే విఱైన్దు శెన్ఱు అవర్కళ్ దర్శనత్తాల్ వన్ద అరివు కేడు ముదలాన దురిత మెన్ఱు పేర్ పెఱ్ఱవై యెల్లావఱ్ఱైయుమ్ పోక్కుమ్ స్వభావనానవన్॥ యమభటులు సంసారిచేతనులఁ గొనిపోవు నపుడు హింసను సహించక భయపడి తత్కాలంబున భగవంతుని యాశ్రయించినవార్లను భగవంతుఁడు తనభటులను పంపించక తానే పరుగెత్తి వార్లను రక్షించుచున్నాఁడని తత్కాలాశ్రితులపరముగ నిర్వహించియున్నారు. ఇయ్యది యమవశ్యత్వము భగవదాశ్రితులకు లేదని తెలుపునుగాని వారి యభిమతంబునకు సాధకంబుగాదు.

(2) తిరువాయ్ మొఴి-3 ప. 6-తి. 8 పా. ,, తుయరమేతరు" (అయరవాఙ్గునమన్ఱమర్కురునఙ్జినై) వ్యా-ఆ - (అయర) స్వాశ్రితజనఙ్గళై యమకిఙ్కరర్ బాధికూడపడి యవర్కళై రక్షిత్తరుళుమ్ స్వభావనాయ్. ఈడు-(అయర) తన్ తిరువడిగళై యాశ్రయిత్తారై, యఱివు కలఙ్గుమ్బడిక్కీడాక ప్రాణవియోగత్తైప్పణ్ణక్కడవరాయిరున్దుళ్ళ యమభటర్కు, కాణ్ఱవొణ్ణాత నఞ్జాయుళ్ళవనై.

ఇచ్చట ఈడు వాక్యమునకు అన్వయక్రమమెట్లనఁగా. "అఱివు కలఙ్గుమ్బడిక్కీడాక ప్రాణవియోగత్తైప్పణ్ణక్కడవరాయిరున్దుళ్ళ యమభటర్కు తన్ తిరువడిగళై యాశ్రయిత్తారై కాణ్ఱవొణ్ణాత నఞ్జాయుళ్ళవనై" యని. బుద్ధి భ్రమించునట్లు ప్రాణవియోగము చేయు స్వభావముగల యమభటులకు స్వాశ్రితులందుఁ బ్రవేశము లేకుండఁ జేయువాఁడు భగవంతుఁడు అని ముప్పత్తారాయిరప్పడియొక్క. భావము. వాక్యగతి యిటులుండగ బుద్ధిభ్రమమును యమభటకృత ప్రాణాపహార

మును వారు భాగవతులయందు అన్వయించుట అభినివేశకార్యముకాని అన్యముకాదు. వారు ఈడునకు అపార్థముచేసినారని ఆరాయిరప్పడి వలన తెలియనగును.

తిరువాయ్మొళియందు 1 - పత్తు. 3-తి. 8 పా “అజ్గోడువినై యుడనే మాళుమోర్ కుఱైవిల్లై” అను మూలమునకును, అచ్చటముప్పత్తారాయిరప్పడి వ్యాఖ్యానమునకును “ఉత్తరపూర్వాఘయో రశ్లేష వినాశౌ” ఇత్యాదిప్రమాణంబులకు అనుగుణంబుగ వ్రాయుచువచ్చిన అరుంబదకారులు నిర్మూలముగ “స్వచరణ సమాశ్రితానాం పూర్వవృత్త మవలోక్య......యని వ్రాయుట అసంగతముగాన వారి వాక్యమును ఇచ్చట ఉదహరించుట యుక్తము కాదు. కావుననే సాంప్రదాయికులు పూర్వాచార్యవచనంబులకు అవిరుద్ధంబులైన వ్యాఖ్యానంబులను పరిగ్రహింతురుగాని విరుద్ధంబులైన వ్యాఖ్యానంబులను అంగీకరింపరు. “స్మృత్యనవకాశదోష ప్రసఙ్గ” న్యాయము నిచ్చటఁ దలంపవలయును. అరుంబదములోనుండు “సమాశ్రిత” శబ్దమును వ్యాఖ్యానములో నుండు“ఆశ్రిత”శబ్దమును ఏకాంతిపరమైకాంతి ప్రపన్నులందే నిర్వహింపవలయుననుటకు ప్రమాణములేదు. ప్రపన్నులందే అద్వేషిత్వాదిమాత్రంబులచే ననేకభేదంబులుగలవనుట ప్రమాణసిద్ధంబుగద. అట్టివారియందును భగవంతునకు ఇంతటి ఆదరముగలుగుట యసంభావితము గాదు. అరుంబదమును ప్రమాణముగ సాధించవలయునని ఎంతపాటు పడినను మూలమునకు విరోధము గలుగుటచేన అరుంబదము అనాదరణీయమగుటకు సంశయము లేదు. వారి ఇష్టార్థము సిద్ధించలేదు.

(3) నాన్ముకన్ తిరువన్దాది 68 పా ‘తిరువడి తన్నామమ్ మఱన్దుమ్ పుఱమ్ తొళామాన్దరై” అనినచో జూపఁబడిన అధికారులెవరని విచారించవలయును. ఈ అధికారులను ఏకాన్తి, పరమైకాన్తి, పరమ భాగవతశబ్దములచే వ్యవహరింపఁదగదు. ఆ వ్యవహారంబున కర్హులు

"ఉణ్ణుమ్‌శోఱు" "తస్య సర్వం సఏవహి" ఇత్యాదిరీత్యా భగవంతునే ధారకపోషక భోగ్యంబులుగఁ దలంచియున్న వారుగాని అన్యులుగారు. వీరన్ననో "తిరువడితన్నామమ్ మరన్దుమ్" అనుటచే భగవన్నామమును సయితము మఱచినవారని స్పష్టమగుచున్నది. కావున అట్టి పరమభాగవత విషయమును విచారించు సందర్భమున వీరు అసన్నిహితులు. అయినను వీరియందు గుణము భార్యయందు భర్తృశుశ్రూషాదులు లేకున్నను పురుషాన్తరసమాగమ రూపవ్యభిచారము లేకుండుట వలె "పురన్దొఴామాన్దర్" అని దేవతాన్తరభజన ప్రసక్తి లేకుండుటయే గుణము.

భగవదత్యన్తాన్తరంగులగు పరమభాగవతులకును వీరలకుగల భేదము అభినివేశాంధులగు మనకు దోచకున్నను ప్రమాణపరతంత్రులకు దోచకమానదు. ఇట్టివారివిషయముననే యాదృచ్ఛిక దర్శనము కలిగినచో అనువర్తించవలయునని యముఁడు దిట్టపఱచియుండగా పరమభాగవతోత్తముల విషయమున యమదర్శన నియమమునుఁ జెప్పుట పరిహాస్యము. ఇచ్చట దర్శనము యాదృచ్ఛికముగాని నియతముగాదు. ప్రాణవియోగహేతువునుఁగాదు. ఇటులుండఁగా పరమభాగవత విషయంబనియు నియతంబనియు ప్రాణవియోజనార్థంబనియు వారు సాధించుటకు ఈ ప్రమాణంబు శక్తంబు కాదు. వారు నిర్దేశించిన ప్రమాణంబులగతి ఇటులుండఁగ ఇత్యాది ప్రమాణపరంపరలచే అని యనిర్దిష్ట ప్రమాణంబులకును వారు ఆరంభించిన ప్రమేయములకును సామరస్యమెటులుండునో పండితులు జూచెదరుగాక. "బలాత్కారముగ యమాదులు ప్రాణములనుదీసికొని వెడలిపోవునపుడు సర్వేశ్వరుఁడు" ఇత్యాదియైన వారివాక్యములో సర్వేశ్వరునియందు ఆలస్యాజాగరూకత్వాది దోషంబులును యమాదులయందు భగవదనువృత్తివైకల్యమును సిద్ధించకమానదు.

(4) స్కాన్దాగ్నేయపురాణ పరిశిష్టమగు తులాకావేరీమహాత్మ్యమిప్పుడు వారికి శరణంబగుటకు సంతసించుచున్నారము. ప్రమాణం

బని అంగీకరించినను "పశ్యతే సుకృతాత్మనః" యనునది యొక్కటియే స్వర్గాది పుణ్యలోకగాముల విషయంబియ్యది యనుటకు చాలినంత నిదర్శనము. కావున నిది "ఉభే విద్వాన్ పుణ్యపాపే విధూయ" "ఉభే సుకృత దుష్కృతే ధూనుతే" ఇత్యాది ప్రమాణములచే జెప్పఁబడిన యధికారి విషయంబుగాదని తేటపడుచున్నదిగదా.

(5) ఉత్తరరామాయణము 103-104 సర్గములలో రామావతార సమాప్తియందు, శ్రీభాగవతము 11-వ స్కన్ధము 31-వ అధ్యాయములో కృష్ణావతారసమాప్తియందును యమరుద్రులువచ్చిన పిదప రామకృష్ణావతారములు సమాప్తిఁ జెందినవియని వ్రాయుచు భాగవతోత్తముల ప్రాణోత్క్రమణమునకు ఈ యవతారముల సమాప్తి దృష్టాన్తముగాఁ జూపఁబడియున్నది. దీనిని ఇచ్చట విచారించవలయును. ఉత్తరరామాయణము 110-వ సర్గము 11-12 శ్లోకములు (11) యామిచ్ఛసి మహాతేజ స్తాం తనుం ప్రవిశ స్వయమ్। (12) పితామహావచ శ్శ్రుత్వా వినిశ్చిత్య మహామతిః।వివేశ వైష్ణవం తేజ స్సశరీరస్సహానుజః॥ ఈ శ్లోకములవలన శ్రీరామునకు ప్రాణోత్క్రమణము, దేహవియోగమును కలుగలేదని తెలియుచున్నది. శ్రీరాముఁడు అనుజులతోఁగూడ విష్ణు సంబంధమైన తేజములో ప్రవేశించినట్లు చెప్పఁబడియున్నది. ఈవిషయము భాగవతుల ప్రాణోత్క్రమణమునకు దృష్టాంతముగా నెట్లగును. శ్రీభాగవతమున 11-వ స్కన్ధము 31-వ అధ్యాయములో శ్రీకృష్ణుడు అశరీరముతోనే వైకుంఠమునకు వేంచేసినట్లు చెప్పఁబడియున్నది. భాగవతుల ప్రాణోత్క్రమణమునకు కృష్ణావతారసమాప్తి ఎట్లు నిదర్శనమగును.

"న భూతసంఘసంస్థానో దేహోఽస్య పరమాత్మనః"

"న తస్య ప్రాకృతా మూర్తిః" "కల్పే కల్పే జాయమాన స్స్వమూర్త్యా"

పరమాత్మ స్వరూపములైన శ్రీరామకృష్ణశరీరములు పఞ్చభూత సముదాయములచే నేర్పడినవికావు. ప్రతికల్పమునందు పరమపదములో

వేంచేసియుండు పరమాత్మ, అప్రాకృత దివ్యశరీరముతో నాశ్రితులను రక్షించుటకు నవతరించుచున్నాఁడు. ఈ ప్రమాణార్థములను నమ్మాళ్వార్లు 3-ప 5 తిరువాయ్మొళిలో "ఆదియుం శోది యురువై" అను పాశురమునందు విశదముగ ననుగ్రహించియున్నారు. ఈ పాశురమునకు అర్థమును నంబిళ్ళైగారు విపులముగ సాధించియున్నారు.

శ్రీవచనభూషణము. 3 ప్రకరణము "రామకృష్ణాద్యవతారంకళిల్ మనుష్య సజాతీయతాబుద్ధి భగవదపచారమ్" అప్రాకృతమైన భగవచ్ఛరీరమునకు ప్రాకృతమనుష్య దేహమునకు సామ్యమునుజెప్పుట శరవృత్తిగాని ఇతరముకాదు.

ప్రపన్నవైభవమును జెప్పఁబూని శ్రీరామాయణవృత్తాంతమును బల్కఁబూనుట స్వపరవివేకాభావకృతము. రాముఁడు ప్రపన్నుఁడా! ఓహో సముద్రమును శరణము జొచ్చెకాబోలు! ఇట్టివియెల్లఁ బ్రపత్తియే యగునెడ "సుగ్రీవం శరణంగతః" ఇత్యాదులును ప్రపత్తియగుచు "విషయనియమమేయుల్లదు" అను పిళ్ళైలోకాచార్యుల శ్రీసూక్తి విరోధంబుచే ననాదరణీయంబులగును. శ్రీరామచంద్రుని నిర్యాణకాలంబున దండధరునిదర్శనము అతని సంహారాధికారముచేగల్గినచో బ్రహ్మ పంపెననుటకు గతంబేమి. సృష్ట్యధికారియగు బ్రహ్మకు సంహారంబున బ్రసక్తియేల. అధికృతుఁడగు యమునకు అనధికృతుఁడగు బ్రహ్మయాజ్ఞ ఎందులకో? కావున నిది సంహారాధికారకృతమని సాధించుటకు కారణము వారికేమ్మృగ్యము.

"అథ తత్రాగమ ద్బ్రహ్మా భవాన్యాచ సమంభవః" అను శ్రీభాగవత కృష్ణనిర్యాణఘట్టములోనుండు వాక్యము వారికనుకూలము కాదు. సంహారాధికారముచే రుద్రుఁడు వచ్చియుండెనయెడల పార్వతి బ్రహ్మ వీర్లయొక్క ఆగమనంబెందులకో? సంహారంబునందు రుద్రునకు నధికారము గలిగియుండుటచే నతనిసివిడనాడియుండని పార్వతి యతని

తోఁగూడవచ్చెనని కల్పించినను బ్రహ్మరాక నిరర్థకమైయుండును. మరల సృజించుటకై బ్రహ్మవచ్చెనని చెప్పినచో భగవంతుని జగత్కారణత్వము రమ్యముగఁ దేలినది. "ఇచ్ఛాగృహీతాభిమతోరుదేహః" "స ఉ శ్రేయాన్ భవతి జాయమానః" "తస్య ధీరాః పరిజానన్తి యోనిమ్" ఇత్యాదిప్రమాణసిద్ధంబగు నవతార రహస్యజ్ఞానము వారియందే నెలకొని వారిని ధీరులజేయకమానదు. బాణాసురయుద్ధము గోవత్సాపహరణవృత్తాంతములను దెలిసినవారు ఇందులకై పరిహసించుచున్నారు. ఇచ్చట విశేష్యపదమును "హర" శబ్దముచే నిర్దేశించక "భవశబ్దముతో నేల నిర్దేశించిరో బరికింపుడు.

(6) భారతాన్తర్గత పతివ్రతా మాహాత్మ్యపర్వమునందు సావిత్రీ పాతివ్రత్య మాహాత్మ్యము జెప్పఁబడియున్నదిగాని సత్యవంతునియందు ఆరోపింపఁబడిన పరమభాగవతత్వాంశమున కుపపాదకమించుకయైనను లేదు. యముఁడు పాశముతోఁగట్టి ఆకర్షించినటుల భారతమునందు స్పష్టముగనుండువాక్యము తులాకావేరీమాహాత్మ్యంబునకు విరుద్ధంబై సత్యవంతుని యందారోపింపఁబడిన భాగవతత్వమును సహింపనేరదు.

(7) "నఖలుభాగవతాయమవిషయం గచ్ఛన్తి" యనువాక్యము పరమభాగవతోత్తములగు ప్రపన్నోపాసకులకు యమదర్శనము యమలోకగమనము లేదని జెప్పుచున్నది.

ఇట్లుండుటవలన యమదర్శనము ప్రపన్నవిషయంబుగ నొక్క ప్రమాణముచేతనైనను నిరూపణముచేయకయే ప్రపన్నులందు సౌమ్యరూపంబుగ యమదర్శనముకలదని కల్పించుట యజాతపుత్రనామకరణన్యాయమునసుసరించి యాశ్చర్యకరమైయున్నది.

(8) "సర్వేఽస్మై దేవా బలిమావహన్తి" (తైత్తిరీయ ఉపనిషత్తు శీక్షావల్లి 5 అను వాకము కడపటి వాక్యము.) ఈ యనువాకముల్లో బ్రహ్మవిద్యకంగముగనుండు భూరాదివ్యాహృత్యుపాసనముఁ

జెప్పబడియున్నది. 6 అనువాకమునందు బ్రహ్మవిద్యోపాసనమును చెప్పి అట్టి ఉపాసనము సిద్ధించిన పురుషుఁడు హార్దానుగ్రహమువల్ల సుషుమ్న నాడిని దెలిసికొని " వ్యపోహ్య శీర్షకపాలే " శిరః కపాలమును భేదించు కొని ఉత్క్రాంతుఁడై అగ్న్యాది లోకములకుఁ బోయి వారివలన పూజింపఁ బడుచున్నాఁడని మాహాచమస్యుఁడు ప్రాచీనయోగ్యున కుపదేశించుచున్నాఁడు. ఈశ్రుతి ముక్తవిషయంబుగాన నాతివాహిక సత్కారమునుఁ దెలుపుచున్నది. ముక్తవిషయమైన యాతివాహిక సత్కారములనుఁజెప్పు శ్రుతులకు విరోధములేక "సర్వ" శబ్దమునకు సంకోచమును చెప్పి అర్థముఁజేసి యైకకంఠ్యముఁ జేయవలయును. ఈ వాక్యము యమాదిపరివారములకు ఆతివాహికులలో నన్వయములేదని తెలియఁ జేయుచున్నది.

9. " ద్రవన్తి దైత్యాః ప్రణమన్తి దేవతాః " విష్ణుధర్మము మాఙ్గల్యస్తవము. " నమన్తి దైత్యాః " అను పాఠము ఎచ్చట నున్న దో తెలిసినదికాదు.

ఈరీతిగ నామూలచూడంబుగ భాగవతులయందు నిందమో పుచు భగవంతునియందు అజాగరూకత్వాదులను దెలుపుచు కలినాశన వైభవులగు శ్రీయతీంద్రులయొక్క వైభవమును దెలుపు " కలియుం కెడుమ్ కణ్డుకొళ్మిన్ నమనుక్కిఙ్గుయాదొన్నుమిల్లై " ఇత్యాది ప్రపన్న జనకూటస్థుల వచనంబులకు అత్యంతవిరుద్ధంబులగు విషయంబుల నుప న్యసించుట శాస్త్రసంప్రదాయవిరుద్ధంబుగాన పరమభాగవతోత్తము లకు ఎంబెరుమానార్ దర్శనమేగాని యమదర్శనములేదనిసిద్ధము.

ఇయ్యది ప్రపన్నవైభవరక్షయందు పరపక్షప్రతిక్షేప మను

పూర్వభాగము.

శ్రీరస్తు.

శ్రీమతే రామానుజాయ నమః.

ప్రపన్న వైభవ రక్షయందు

స్వపక్షస్థాపనమను ఉత్తరభాగము.

యాన్ దృష్ట్వా వైష్ణవాన్ దూరే ధావన్తి యమకిఙ్కరాః ।
తా న్ప్రపద్యే మహాభాగా న్మధుసూదనసంశ్రితాన్ ॥

శ్రియఃపతియై శ్రీవైకుంఠనికేతనుఁడై నిత్యముక్తానుభావ్యుఁడై నిరతిశయానన్ద యుక్తుఁడైన సర్వేశ్వరుడు "యతోవా ఇమాని భూతాని జాయన్తే" "జన్మాద్యస్య యతః" "అఖిలభువనజన్మ" ఇత్యాది నిదర్శిత ప్రకారంబున నిఖిల జగజ్జన్మ స్థితి లయకారణభూతుడైనను చతుర్ముఖ పర్యంతము తానే యద్వారకంబుగ సృజించియు, ఇతరులను చతుర్ముఖాదిద్వారకంబుగ సృజించురీతిని స్థితియందును స్వయముగను మాతాపితృ రాజాదిద్వారకంబుగను ప్రవర్తించుట శాస్త్రములచే గని యున్నారము.

వీనితో సమానముగ యమతద్దూతాదిద్వారంబుగను స్వయముగను సంహారంబునందును ప్రవర్తించుట శాస్త్రసిద్ధము.

అందు యమాదిద్వారకత్వము సామాన్య జనవిషయమై యుండును. రావణాదుల సంహారంబునందు యమాదిద్వారకత్వంబును విడనాడి స్వయముగ బ్రవర్తించెననుటయు నితిహాసపురాణాది సిద్ధంబుగదా.

ఇచట సంహారమనగా పఞ్చభూతసమష్ట్యాత్మక శరీరంబునుండి జీవుని విడదీయుట.

అట్టి సంహారము పునఃపునః ప్రకృతిసంబన్ధ సహాంబొక్కటియు, తదసహాంబనుమాత్రంబున మఱియొకటియు, తదనంతరభావి దాస్యమహా

నన్ద సంపాదనపర్యన్తంబున మఱియొకటి యనియు మూడువిధంబులుగ
నుండును.

ఇందు ప్రథమము స్వర్గనరకస్థానులగు జీవుల శరీరవియోగము

ద్వితీయము అక్షరగతి యనంబడు కైవల్యము.

తృతీయంబు పరమపురుషార్థ సంపాదన రూపంబైన శ్రీవైష్ణ
పరమపదప్రాప్తి.

వీనిలో స్వర్గ నరకంబులఁ బొందువారికి నిర్యాణకాలంబు
యమతద్దూత దర్శనంబు గలదనుట నిర్వివాదము.

పరమపదప్రాప్తిగల ప్రపన్నోపాసకులకు నిర్యాణకాలంబు
యమతద్దూతాది దర్శన ప్రసక్తియించుకైనను గనుపించదనుటన
ప్రమాణములచేఁ దెలియజేయుచున్నారము.

1. శ్రీభాష్యము 4 అధ్యాయము 1 పాదమున బ్రహ్మవిద్యోపాస
ప్రకారమును విశదముగ విచారించి అట్టియుపాసనమును ఒకమార
చేయవలయునా లేక పలుమారులు చేయవలయునాయని శంకించ
కొని ఉపాసనారంభము మొదలు మరణము సంభవించువరకుఁ జేయవ
సినదని ఆ ప్రయాణాధికరణములో “ఆప్రయాణాత్తత్రాపిహిదృష్టమ్
అను సూత్రార్థమును విషయవాక్యములచేత శ్రీభాష్యకార్లు సిద్ధాం
పఱచినారు.

పరమభాగవతోత్తములైన ప్రపన్నోపాసకులకు ప్రపన్నత్వమ
ఉపాసకత్వము సిద్ధించుటకుముందు చేసియుండు తత్తత్పాపకర్మఫలాన
భవము, ప్రపన్నత్వము ఉపాసకత్వము సిద్ధించినపిమ్మట ప్రమాదము
గల్గు తత్తత్పాపకర్మఫలానుభవము గల్గునా లేదాయని శంకించుకొ
పూర్వోత్తరపాపములు బ్రహ్మవిద్యాసామర్థ్యముచేత నశించిపోవు
న్నవని తదధిగమాధికరణంబున “తదధిగమ ఉత్తరపూర్వాఘయో

శ్లేషవినాశౌ తద్వ్యపదేశాత్ ” అను సూత్రార్థమును. శ్రీభాష్యకారులు విషయవాక్యములచే నిర్ణయించియున్నారు.

ఆయధికరణ విషయవాక్యములు “ తద్యథేషీకతూల మగ్నౌ ప్రోతం ప్రదూయేతైవం హాస్యసర్వేపాప్మానః ప్రదూయన్తే” ఛా-5-24-3. అనగా అగ్నిలోపడిన రెల్లుసుంకు ఎట్లుదహింపబడునో అటుల ఈబ్రహ్మ విదునియొక్క ముందుండిన పూర్వాఘములన్నియు బ్రహ్మవిద్యామాహాత్మ్యమువలన నశించిపోవును.

మఱియు “ తద్యథా పుష్కరపలాశ ఆపో నశ్లిష్యన్తే ఏవ మేవంవిది పాపంకర్మ నశ్లిష్యతే” ఛా-4-14-3. అనగా తామరాకునందు జలము ఎట్లు అంటదో అటులనే ఈ బ్రహ్మజ్ఞానియందు ప్రామాదికోత్తరాఘములు అంటవు.

ఈ విషయమునే “ ద్విషన్తః పాపకృత్యాం సుహృద స్సాధుకృత్యామ్ ” అని శాట్యాయన శ్రుతియు విశదపరచుచున్నది. దీనినే “ జ్ఞానాగ్ని స్సర్వకర్మాణి భస్మసాత్కురు తే తథా ” గీ-4-37-యను వాక్యంబున జూడనగు. “ ఉభే విద్వాన్పుణ్యపాపే విధూయ ” “ ఉభే సుకృతదుష్కృతే ధూనుతే ” “ అశ్వఇవ రోమాణి విధూయ పాపమ్ ” ఛా-8-13-1. ఇత్యాది శ్రుతులచేత నీ విషయమే యుద్ఘోషింపబడుచున్నది.

ఇటుల యమదర్శనాది హేతుభూతమైన పాపంబునకిట్టి యధికారియందు సంభవ మెంతమాత్రము లేదుగాన పాపకార్యమైన యమదర్శనాదుల కెంతమాత్రము అవకాశము లేదు.

శ్రీభాష్యావలోకనము లేని కొందరు “ నాభుక్తం క్షీయతే కర్మ కల్పకోటిశతైరపి ” బ్రహ్మవైవర్త ప్రకృతి ఖండ-26-అ-70. అను ప్రమాణమును ఆధారముగ పెట్టుకొని అనుభవించక కర్మ నశించదని

చెప్పెదరు. నాభుక్త......వచనమునకు విషయ వ్యవస్థను శ్రీభాష్య
కార్లు అనుగ్రహించి ఈ వచనమునకును పాపములయొక్క అశ్లేష
వినాశమును జెప్పుశ్రుతులకును గల పరస్పర విరోధమును పరిహరించి
యున్నారు.

2. ఈ యధికార్యుత్క్రాన్తి ప్రకరణంబును జూచినను యమ
దర్శనప్రసక్తియు గానరాదు.

అది ఎట్లనగా-శ్రీభాష్యం 4 అధ్యాయము 2-వ పాదమునకు
ఉత్క్రాంతిపాదమని పేరు. అందులో సామాన్యముగ ఉత్క్రాంతి
ప్రకారమును జెప్పుచు ప్రపన్నోపాసకులకు ఉత్క్రాంతిలో గల విశేష
మును దెలుపుచున్నారు. సామాన్య జీవులకు ఉత్క్రాంతిదశయందు
నాడినియమములేదు. ప్రపన్నోపాసకులకు ఉత్క్రాంతియందు నాడి
నియమము కలదని తదోకోధికరణమునందు జెప్పబడియున్నది. 16
సూత్రము "తదోకోగ్రజ్వలనం తత్ప్రకాశితద్వారో విద్యాసామర్థ్యాత్
తచ్ఛేషగత్యనుస్మృతియోగాచ్చ హార్దానుగృహీతశ్శతాధికయా"
విద్యాసామర్థ్యాత్ - పరమపురుషారాధనరూప బ్రహ్మవిద్యోపాసన
మహిమచేతను; తచ్ఛేషగత్యనుస్మృతియోగాచ్చ-అట్టి బ్రహ్మవిద్యకు
అంగముగనుండు అర్చిరాది దేవతావిశేషానుగతి చింతనమువల్లను
(ప్రపన్నజీవుడు ఉపాసకజీవుడు); హార్దానుగృహీతః - (భవతి) ప్రసన్ను
డైన పరమపురుషునిచే ననుగ్రహింపబడుచున్నాడు. (పిదప) తదో
కోగ్రజ్వలనం (భవతి) జీవుని నివాసస్థానమగు హృదయకమలాగ్ర
మునందుండు సుషుమ్నానాడికి ప్రకాశముగలుగుచున్నది. తత్ప్రకాశి
తద్వారః-ఆపరమపురుషానుగ్రహమువల్ల వెలుంగుచున్న సుషుమ్న
నాడి ద్వారమునుదెలుసుకొని; చేతనుడు శతాధికయా-101 నాడియైన
సుషుమ్నానాడిలో బ్రవేశించి శిరస్సునుభేదించుకొని వెలుపల ఊర్ధ్వ
మార్గముగ బోవుచున్నాడని సూత్రార్థము. యిచ్చట హృదయకమల

మధ్యవర్తియైన పరమాత్మని సాన్నిధ్యమున యమదర్శన ప్రసక్తి యెట్టిది?

ఈ యర్థమును "కఠ, తైత్తిరీయశీక్షావల్లి, ఛాందోగ్య, బృహదారణ్య, కౌషీతికి, త్రిపాద్విభూతిమహానారాయణోపనిషత్ మొదలగు శ్రుతులందును, భాగవతాదులందును బ్రహ్మవిదునియొక్క ఉత్క్రాంతి ప్రకారము జూడవచ్చును.

శ్రీ పిళ్లైలోకాచార్యులు అర్చిరాది ప్రబంధంబున "మాకవైకుంద్దమ్"......ఇత్యాది వాక్యములచేత సూత్రార్థమును శ్రీభాష్యానుసారముగ బ్రహ్మవిదుత్క్రాంతి ప్రకారమును నిరూపించి ఇటులనే ప్రమేయశేఖరములో విస్తరించియున్నారు.

వేదాంతదేశికులవారు "పరమపదసోపానమ్" అను గ్రంథంబున ఉత్క్రాంతిపర్వయందు బ్రహ్మరుద్రేంద్ర యమాదిగళుక్కుం పోలే యమకిజ్కర నిరపేక్షమాకత్తానే ఉత్క్రమణ నిమిత్తమాగ నిన్ఱు అని భాగవతుల నిర్యాణకాలమున భగవంతుని సాన్నిధ్యము గలదని నిర్ణయించిరి.

3. శ్రీభాష్యం 4 అధ్యాయము 3 పాదమునకు గతిపాద మనిపేరు. ఇందు లోముక్తాత్ముల గమనమార్గమును జెప్పియున్నది. "అర్చిరాద్యధికరణము, వాయ్వధికరణము, వరుణాధికరణము, ఆతివాహికాధికరణము, ఈ అధికరణములలో ఇట్టి ముక్తజీవుని కొనిపోవుటకు ఎదుర్కొనివచ్చు వాయ్వాది దేవతావిశేషములు ఆతివాహికులు వారివారి లోకములు ముక్తజీవుని పూజించుట ఇత్యాదివిషయములు విశదముగ జెప్పబడియున్నవి. వానియందును వాని విషయవాక్యముల యందును యమదర్శన ప్రసక్తి గనపడలేదు.

4. ప్రపన్నోపాసకులకు దేహత్యాగేచ్ఛ గలుగు నపుడు విష్ణుపార్షదులు వచ్చుచున్నారనుటకు ముఖ్యప్రమాణము. అథర్వశిఖాన్త

గత త్రిపాద్విభూతి మహానారాయణోపనిషత్తులో 5 అధ్యాయ
జీవునకు "అత్యన్తోత్కృష్ట సుకృతపరిపాకవశాత్ సద్భిః సఙ్గో జాయ
ఇత్యాది వాక్యములవల్ల జ్ఞానోదయమునుజెప్పి "భక్త్యతి శ
నారాయణ స్సర్వమయ స్సర్వావస్థాసు ప్రవిభాతి. సర్వాణి జ
నారాయణ మయాని ప్రవిభాన్తి. నారాయణవ్యతిరిక్తం నకిఞ్చి
ఇత్యేతత్ బుద్ధ్వా విహరత్యుపాసక స్సర్వత్ర. నిరన్తరసమాధి
పరాభిః జగదీశ్వరాకారా స్సర్వత్ర స్సర్వావస్థాసు ప్రవిభాన్తి.
మహాపురుషస్య క్వచిత్క్వచిత్ ఈశ్వరసాక్షాత్కారో భవతి.
దేహత్యాగేచ్ఛా యదా భవతి. తదా వైకుంఠపార్షదా స్సర్వే స
యాన్తి. తతో భగవద్ధ్యానపూర్వకం హృదయకమలే వ్యవస్థిత
త్మానం స్వమన్తరాత్మానంచ సంచిత్య సమ్యగుపచారైరభ్యర్చ్య అ
సమన్త్రి ముచ్చరన్" (ఈ మంత్రము శ్రీభాష్యమునందు ఉన్న
సర్వాణి ద్వారాణి సంయమ్య సమ్యక్ మనో నిరుధ్యాచోర్ధ్వ
వాయునా సహప్రణవేన ప్రణవానుసన్ధానపూర్వకం శ్శనైశ్శనై
బ్రహ్మరంధ్రాత్ వినిర్గత్య.........ప్రాకృతపూర్వదేహం పరిత్య
సుదర్శనపురుషం పురస్కృత్య విష్వక్సేనపరిపాలితో వైకుంఠపార్ష
పరివేష్టితః......తతో వైకుంఠవాసిన స్సర్వే సమాయాన్తి త
సర్వాన్ సంపూజ్య తైస్సర్వై రభిపూజితశ్చోపర్యుపరి గత్వా (విర
నదీం ప్రాప్య తత్ర స్నాత్వా భగవద్ధ్యానపూర్వకం" ఇత్యాదివాక్యమ
చేత ముక్తులైన ప్రపన్నోపాసకుల మహిమ చెప్పబడియున్నది. యి
యము తద్ఘటాదిప్రసక్తి గనపడలేదు.

5. క్రింది ప్రమాణములచే బ్రహ్మజ్ఞానికి నార్థంబుగ సిద్ధి
యమదర్శనాభావంబును శాబ్దంబుగను కొన్ని ప్రమాణములు
పాదించుచున్నవి. అదియెట్లనిన:—

సకృ న్మనః కృష్ణపదారవిన్దయోః నివేశితం తద్గుణరాగి యైరిహ। న తే యమం పాశభృతశ్చ తద్భటాన్ స్వప్నేఽపి పశ్యన్తి హి చీర్ణనిష్కృతాః॥ భాగ-స్కం-6-అ-1-శ్లో 19.

తా. భగవత్కల్యాణగుణములను ధ్యానించుటలో అనురాగముగల మనస్సును ఎవరైతే శ్రీకృష్ణపదారవిందంబులయందు వకపర్యాయమునిలిపి ప్రపత్తియోగనిష్ఠులగుచున్నారో. అట్టివారలు సకలపాపంబులకును కృతప్రాయశ్చిత్తులగుటంబట్టి యమునిగాని పాశహస్తులుగానుండు యమభటులగాని స్వప్నములోను జూడరు.

అజామిళోపాఖ్యానమును చెప్పుచున్నారు. శ్రీభాగ-6-స్కం-1-2-3 అ. అజామిళునకు విష్ణుదూతసత్సంగముచేత జ్ఞానముకలిగి గంగాతీరంబున యోగనిష్ఠుడై ప్రాణోత్క్రమణసమయమున ముందు వచ్చిన విష్ణుదూతలే వచ్చినపుడు స్థూలశరీరముతో వార్లను సేవించి గంగానదిలో తనకళేబరమును వదలి వారియొక్క సారూప్యమును పొంది

సాకం విహాయసా విప్రో మహాపురుష కింకరైః।
హైమం విమాన మారుహ్య యయౌ యత్ర శ్రియఃపతిః॥
భాగ-స్కం-6. అ-2-శ్లో 45.

తా. అజామిళుండను విప్రుండు భగవంతుని కింకరులతో నాకాశమార్గంబున బంగారువిమానమెక్కి వైకుంఠమునకుపోయెనని భావము.

నవై స నరకం యాతి నేక్ష్యతే యమ కింకరైః
యద్యప్యమఙ్గలో మర్త్యో విష్ణులోకే మహీయతే॥
భాగ-స్కం-6-అ-2. శ్లో 49

ఈ యజామిళుని చరిత్రమును నమ్మికతో వినినవారు సయితము క్రింద పాపములుజేసియుండినను నరకమునుజేరరు. యమకింకరులచే జూడబడరు. విష్ణులోకమును జెందుదురనిభావము.

తే దేవ సిద్ధ పరిగీత పవిత్రగాథా యే సాధవ స్సమదృశో భగవ
త్ప్రపన్నాః। తా న్నోపసీదత హరే ర్గదయాభిగుప్తా నైషాం భయం
నచ వయం ప్రభవామ దణ్డే॥ భాగ-స్కం-6-అ-3-శ్లో 27.

తా. యెవ్వారు సర్వభూతములయందు సమదృష్టి గలవారలై
భగవత్ప్రపన్నులై యుందురో వారు దేవతులచేతను సిద్ధులచేతను
స్తుతింపబడిన పవిత్రములైన చరిత్రములు గలవారలగుచున్నారు. భగ
వంతుని కౌమోదకిచే పరిరక్షితులైన వారల సమీపమునకు బోకుడు.
వారలకు భయములేదు. వారల దండించుటకు మనము శక్తులము
కాము. అని యముడు తనదూతలకు నాజ్ఞాపించుచున్నాడు.

ఇత్థం స్వభర్తృ గదితం భగవన్మహత్వం సంస్మృత్య విస్మితధియో
యమకిఙ్కరా స్తే తే చాచ్యుతాశ్రయజనం ప్రతి శఙ్కమానా ద్రష్టుంచ
బిభ్యతి తతః ప్రభృతిస్మ రాజన్॥ భాగ-స్కం-6-అ-3-శ్లో 34.

తా. ఓ పరిక్షిన్మహారాజా! ఈ ప్రకారమున తమ యజమా
నుడగు దండధరుడు చెప్పిన భగవన్మాహాత్మ్యంబును విని ఆ యమకింక
రులు విష్ణుదూతలు చెప్పిన రీతిగనే యున్నదని ఆశ్చర్యపడి అది మొ
దలు తమకు యమదండన కలుగునని శంకించి భగవంతుని ఆశ్రయించిన
భాగవతులను జూచుటకు భయపడుచున్నారు.

6. ఈ యర్థమే శ్రీవిష్ణుపురాణమునందును యమకిఙ్కర సంవా
దమున జెప్పబడియున్నది. అదియెట్లనిన:—

స్వపురుష మభివీక్ష్య పాశహస్తం వదతి యమః కిల తస్య కర్ణ
మూలె। పరిహర మధుసూదనప్రపన్నా న్ప్రభురహ మన్యనృణాం
నవైష్ణవానామ్॥ విష్ణు-అం-3-అ-7-శ్లో 14.

హరి మమరగణార్చితాంఘ్రిపద్మం ప్రణమతి యః పరమార్థతోహి
మర్త్యః। త మపగతసమస్తపాపబన్ధం వ్రజ పరిహృత్య యథాగ్ని మా
జ్యసిక్తమ్॥ వి-అం-3-అ-7-శ్లో 18.

యమ నియమ విధూత కల్మషాణా మనుదిన మచ్యుతస క్తమాన
సానామ్। అపగతమదమానమత్సరాణాం వ్రజ భట దూరతరేణ మా
నవానామ్ ॥ వి-అం-3-అ-7. శ్లో 26.

సకల మిద మహంచ వాసుదేవః పరమపుమాణ్ పరమేశ్వర స్స
ఏకః। ఇతి మతి రచలా భవత్యనన్తే హృదయగతే వ్రజ తా న్విహాయ
దూరాత్ ॥ వి-అం-3-అ-7. శ్లో 32.

కమలనయన వాసుదేవ విష్ణో ధరణిధరాచ్యుత శఙ్ఖచక్రపాణే।భవ
శరణ మితీరయన్తి యే వై త్యజ భట దూరతరేణ తా నపాపాణ్ ॥
వి-అం-3-అ 7. శ్లో 33.

వసతి మనసి యస్య సోవ్యయాత్మా పురుషవరస్య న తస్య దృష్టి
పాతే।తవ గతి రథవా మమా స్తి చక్రప్రతిహతవీర్యబలస్య సోన్యలోక్యః॥
వి-అం-3-అ-7. శ్లో 34.

దండధరుడు పాశహస్తుడగు తన కింకరునిజూచి చెవిన జెప్పుచు
న్నాడు. భగవత్ప్రపన్నుల బరిత్యజించుము. నేనితరులకు ప్రభువును
గాని వైష్ణవులకు ప్రభువును గాను. 14.

దేవగణంబులచే పూజింపబడిన పాదపద్మములుగల హరిని పర
మార్థంబుగ నెవ్వడు నమస్కరించుచున్నాడో సమస్తపాపములను స
మాసనముగ వదలిన వానిని నేతిచే ప్రజ్వలించుచున్న యగ్నినివలె దూ
రంబుగ వదలుము. 13.

యమ నియమంబులచే పాపంబుల బారదోలినవారును సదా
భగవన్తునియందు మనంబుగలవారలును మద మాన మాత్సర్యంబుల
విడనాడినవారునగు మానవులను దూరముగ బరిత్యజించుము. 26.

అనంతుడును హృదయగతునునైన భగవన్తునియందు పరిదృశ్య
మాన చేతనాచేతనాత్మక ప్రపంచమును నేనును సర్వాన్తర్యామియైన

పరమపురుషుడే యనుబుద్ధి యెవ్వారికి నిశ్చయంబుగనుండునో వార
లను దూరముగ వదలి పొమ్ము. 32.

కమలనయన! వాసుదేవ? విష్ణో? ధరణీధర! అచ్యుత! శఙ్ఖ
చక్రపాణే! నీవు రక్షకుడవుగాక యని యెవ్వారు జెప్పుదురో పాపహీ
నులగు నట్టి వారలును దూరముగ పరిహరించు భటుడా. 33

అవినాశస్వరూపుడైనయాపరమపురుషుడెవ్వాని హృదయమం
దుండునో యట్టి మహాపురుషుని చూపునందును నీకు ప్రవేశము
లేదు. నీకననేల భగవత్సుదర్శన ప్రభావంబుచే ప్రతిహతబలవీర్యుడ
నైన నాకును బ్రవేశము సున్న. అట్టి మహాపురుషుడితరంబగు పరమ
పదంబును జెందదగినవాడు అని తాత్పర్యము. 34

ఇచట పరమభాగవతులు మధుసూదన ప్రపన్నులని యాశ్రయ
ప్రాబల్యమును, హుతాగ్నికల్పులని పవిత్రత్వ తీక్ష్ణత్వాదులును, అ
గతమదమానమత్సరాణాం, యమనియమ విధూతకల్మషాణాం,అచ్యు
సక్తమానసానాం అని సవాసనంబుగ పాపరూప ప్రతిబన్ధకనాశంబున
శుభాశ్రయానుషంగంబును, సకల మహ మిదమ్"ఇత్యాదులచే భగవ
తునియందు సర్వాత్మకత్వ జ్ఞానంబునునగు మాహాత్మ్యంబును చెప్పి
చక్రప్రతిహత వీర్యబలస్య యని తనయశక్తిని దండధరుడు ప్రకాశిం
జేయుటచే నట్టివారియందు ప్రాణనిష్క్రమణాధికారము యమునక
నయితము లేదని సిద్ధించుచున్నది. ఇటులుండగా కింకరులకు బ్రస
యును లేదుగదా.

కిఙ్కరా దణ్డపాశౌవా నయమో నచ యాతనాః। సమర్థా స్తస్య
యస్యాత్మా కేశవాలమ్బనస్సదా ॥ విష్ణు-అం-3-అ-7. శ్లో 38.

యముడు వాని కింకరులు వారియాయుధంబులు వారివలనగ
గెడు బాధలునన్నియు భగవద్భక్తుని బాధింప సమర్థంబులుగావని భ